క్లుప్తంగా

ఆలయ కమిటీ ఎన్నిక



శ్రీనివాస్, అధ్యక్షుడు

నకిరేకల్ : నకిరేకల్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. చైర్మన్‌గా కోటగిరి శ్రీనివాస్, శాశ్వత గౌరవ అధ్యక్షుడిగా గజ్జల సూర్యప్రకాష్‌రావు, ఉపాధ్యక్షుడిగా వీరవెల్లి రఘునాథ్, ప్రధాన కార్యదర్శిగా చందా కృష్ణయ్య, కోశాధికారిగా గర్రె శ్రీనివాస్, ధర్మకర్తలుగా గుర్రం అంతయ్య, కందాల నారాయణరెడ్డి, శివకోటి ఆంజనేయులు, కందగట్ల వెంకటేశ్వర్లు, బచ్చు హనుమంతు, శిగ రామకృష్ణ, పబ్బతి వెంకన్న, గజ్జల హనుమాన్, కందగట్ల సంతోష్‌లు ఎన్నికయ్యారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టూటౌన్ : స్విమ్మింగ్ పూల్‌కు వచ్చే వారు చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ జయకుమార్ అన్నారు. జిల్లా క్రీడా సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, ఆర్ కిరణ్ కుమార్, నజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె రవికి సన్మానం

మర్రిగూడ : కల్లు గీత కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్‌గా నియామకమైన పల్లె రవికుమార్‌గౌడ్‌ను ఆదివారం హైదరాబాద్‌లో కొండూరు మాజీ సర్పంచ్ ఉడుగు అంజనమ్మఅంజయ్యగౌడ్, బీసీ సంక్షేమ శాఖ మండల అధ్యక్షుడు చెరుకు శ్రీరాంగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు గుణగంట శ్రీరాములుగౌడ్, గౌడ యువజన నాయకులు అంబాలపల్లి రవిగౌడ్, పల్లె నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామానికి చెందిన షేక్ నజీమా ఎనిమిదేళ్ల కూతురు రిజ్వాన పుట్టు దివ్యాంగురాలు కావడంతోపాటు తరచూ అనారోగ్యంతో బాధపడుతోంది. కనీసం లేచి నడిచేందుకు కూడా వీలుకాని స్థితిలో రిజ్వాన ఉంది. ఆమె దీనస్థితిని మన ప్రాణదాతలు ఫౌండేషన్ ద్వారా తెలుసుకున్న మిర్యాలగూడకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ 301 ఫౌండేషన్ సభ్యుడు రాంవంశీ ఆదివారం బాధిత కుటుంబానికి మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో ప్రాణదాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మేరుగు మల్ల రాజ్, నాగరాజు, చరణ్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్ : పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచడాన్ని హర్షిస్తూ నకిరేకల్‌లో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సైదిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు రాచకొండ సునీల్, గర్శకోటి సైదులు, యూనియన్ అధ్యక్షుడు వంటిపాక కృష్ణయ్య, ప్రతినిధులు బట్టు యాదయ్య, పట్టేడి పాండు, సతీష్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ అనుమతులను రద్దు చేయాలని గ్రామ అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం అఖిలపక్ష కమిటీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో అఖిలపక్ష కమిటీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య, మునుగోడు, కిష్టాపురం సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, రాధారమేష్, సభ్యులు కైలాష్, సతీష్, లింగస్వామి, గణేశ్, లక్ష్మణ్, రాంప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

13 నుంచి ఆలయ వార్షికోత్సవాలు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని తులసీనగర్ భక్తాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 13 నుంచి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నేలపట్ల రమేష్, మేనేజర్ రుద్ర వెంకటేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ తేదీ వరకు శ్రీ హనుమాన్ జయంతి, శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడి నియామకం

నల్లగొండ : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా శ్యామ్‌కుమార్‌రెడ్డిని నియమిస్తూ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఆదివారం ఉత్తర్వు ప్రతులను అందజేశారు. ఆర్గనైజేషన్ కార్యాచరణకు కృషి చేయాలని కోరారు.

సబ్సిడీ టార్పాలిన్లు ఏమాయే!

- 2017 నుంచి పంపిణీ నిలిపేసిన ప్రభుత్వం
- వ్యాపారుల వద్ద అధిక ధరలకు కొంటున్న రైతులు
- కొన్నిచోట్ల పట్టాలు దొరక్క అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం



చీకటిగూడెంలో ధాన్యం రాశులపై కప్పిన బస్తాలతో కుట్టించిన పట్టాలు

కేతేపల్లి: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు అన్నదాతలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పదిహేను రోజుల నుంచి వరుసగా కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటను రక్షించుకుందామంటే రైతుల వద్ద టార్పాలిన్లు (కల్లం పట్టాలు) అందుబాటులో లేవు. దీంతో బహిరంగా మార్కెట్‌లో అధిక ధరలకు కొనలేక రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో ఎరువుల బస్తాలతో పట్టాలు కుట్టించుకుని ధాన్యం తడవకుండా కాపాడుకుంటున్నారు.

ఆరేళ్లుగా ఎదురుచూపులు

వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల ప్రకారం కేతేపల్లి మండలంలో యాసంగి సీజన్‌లో 20,178ఎకరాల్లో వరిసాగు చేశారు. అన్ని గ్రామాల్లో ఇప్పటికే వరికోతలు పూర్తయ్యాయి. వరి ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించారు. అకస్మాత్తుగా వర్షం కురిస్తే ధాన్య తడవకుండా కప్పేందుకు టార్పాలిన్లు కరువయ్యాయి. 2017 వరకు వ్యవసాయ, ఉద్యాన శాఖల ద్వారా రైతులకు సబ్సిడీపై టార్పాలిన్లు అందించేవారు. రైతులు వాటిని తీసుకోవడానికి పోటీ పడేవారు. ప్రతిసారి ఆశించిన మేర పట్టాలు రాకపోవటంతో ఉన్నంత మేర అధికారులు రైతులకు అందించే వారు. అయితే 2018లో రైతుబంధు పథకం అమల్లోకి వచ్చిన తర్వాత సబ్సిడీ పట్టాల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది.

నాణ్యతలేని ప్రైవేట్ పట్టాలు..

ప్రభుత్వం రాయితీపై సరఫరాచేసే టార్పాలిన్లు నాణ్యత, మన్నికలో మెరుగ్గా ఉండటంతో ఎక్కువ కాలం ఉపయోగపడేవి. దీంతో పాటు 50 శాతం రాయితీని ప్రభుత్వం భరించేది. ఒక్కో టార్పాలిన్‌కు రైతు తన వంతు వాటాగా రూ.1,250 చెల్లిస్తే ప్రభుత్వం రూ.1,250 ప్రభుత్వం అందజేసేంది. అదే ప్రైవేట్‌గా కొనుగోలు చేసిన టార్పాలిన్‌లు అంత నాణ్యతగా ఉండకపోవడంతో కేవలం ఇవి ఒక పంట కాలానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి. అవికూడా రూ.2,500 నుంచి రూ.3వేల వరకు విక్రయిస్తున్నారు. గ్రామాల్లో కొందామన్నా టార్పాలిన్‌లు అందుబాటులో లేకపోవటంతో సూర్యాపేట, నకిరేకల్ పట్టణాలకు వెళ్లాల్సివస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అద్దెకు పట్టాలు

అన్నదాతలు గ్రామాల్లో తెల్లసంచులతో కుట్టిన పట్టాలను అద్దెకు తీసుకొచ్చి ఆర్థిక భారం మోస్తున్నారు. ఆకాశంలో మబ్బులు కమ్ముకున్నట్టు కనిపిస్తే వెంటనే సమీప పట్టణాలకు వెళ్లి పట్టాలను అద్దెకు తెస్తున్నారు. రోజుకు రూ.20 చొప్పున అద్దె వసూలు చేస్తుండగా రానుపోను చార్జీలు ఇతర ఖర్చులు కలిపి తడిసి మోపెడవుతుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని రైతులు కోరుతున్నారు.

సబ్సిడీపై టార్పాలిన్లు అందజేయాలి



ప్రైవేట్‌గా అధిక ధరలకు టార్పాలిన్లు కొనుగోలు చేస్తున్నాం. అవి పొడవు, నాణ్యత తక్కువగా ఉండడంతో వర్షాలు కురినప్పుడు ధాన్యం తడవకుండా ఆపలేక పోతున్నాయి. మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సబ్సిడీ టార్పాలిన్లు అందజేయాలి.

– పి.సుధాకర్‌రెడ్డి, రైతు, కొత్తపేట

ఇబ్బందులు పడుతున్నాం



20 రోజుల క్రితం వరి కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చాను. రెండు రోజుల క్రితం కాంటాలు ఐనప్పటికీ లారీల కొరతతో బస్తాలు తరలించ లేదు. పట్టాలు సరిపడా లేకపోవటంతో వర్షానికి తూకం వేసిన బస్తాలు తడిచిపోయాయి. తడిసిన బస్తాలను మళ్లీ అరబెట్టాల్సి రావటంతో ఇబ్బందులు పడుతున్నాం.

– వి.సోదయ్య, రైతు, కేతేపల్లి

ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు



సబ్సిడీ టార్పాలిన్‌లు కావాలని నిత్యం రైతులు అడుగుతున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా. రైతుబంధు అమల్లోకి వచ్చిన తర్వాత వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీలు తగ్గిపోయాయి. సబ్సిడీ టార్పాలిన్లపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు.

– బి.పురుషోత్తం, ఏఓ, కేతేపల్లి

రైతును రాజు చేయడమే కేసీఆర్ లక్ష్యం



తేరట్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు(గట్టుప్పల) : రాష్ట్రంలోని రైతులను రాజులుగా చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం తేరట్‌పల్లి గ్రామంలో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సేవా సహకార సంఘం అధ్యక్షురాలు కోడి సుష్మా వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీటీసీ గొరిగే సత్తయ్య, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కోడి వెంకన్న, సర్పంచ్ వీరమళ్ల శ్రీశైలం, డైరెక్టర్లు గిరి సత్తయ్య, తిరందాసు ఆంజనేయులు, అచ్చిన శ్రీనివాస్, డైరెక్టర్ ఝూన్సీరాం, ఇడెం కైలాసం అవ్వారి శ్రీనివాసులు, మలిగ శ్రీశైలం, బరిగల లింగయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి



నకిరేకల్ : మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో సోమవారం నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీ, యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కోరారు. నకిరేకల్‌లో ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న యాసా కరుణాకర్‌రెడి, ఆవుల వేణు, తదితరులు ఉన్నారు.

జయప్రదం చేయాలి

నిరుద్యోగ నిరసన ర్యాలీ, యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కోరారు. నకిరేకల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గునగంటి రాజు, అలుగుబెల్లి మహిందర్‌రెడ్డి, యుసఫ్ జానీ, కోట పుల్లయ్య, బయ్య ముత్తయ్య, కొత్తపల్లి సైదులు, పుగిళ్ల శంకర్, యల్లయ్య, రవి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం జరిగే యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహ కోరారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో భీమనపల్లి సైదులు, పాల్వాయి చెన్నారెడ్డి, పగిళ్ల శ్రీనివాస్, అనిల్, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, శ్యాంసుందర్, శ్రీను, వెంకన్న, చందు, భాస్కర్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

గుండ్రాంపల్లి ఎంపీటీసీ మర్రి వెంకటేశం మృతి



వెంకటేశం(ఫైల్)

చిట్యాల : మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గుండ్రాంపల్లి-2 ఎంపీటీసీ సభ్యుడు మర్రి వెంకటేశం(54) అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. అయన కొంతకాలంగా కాలేయ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. వెంకటేశం సుంకెనపల్లి సర్పంచ్‌గా, వార్డు సభ్యుడిగా, విద్యా కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. ఆయనకు భార్యతోపాటు కుమారుడు, కూతురు ఉన్నారు. వెంకటేశం మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా వెంకటేశం మృతదేహాన్ని టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. వెంకటేశం మృతదేహానికి ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, సర్పంచ్ కక్కిరేణి బోందయ్య, ఉప సర్పంచ్ బాతరాజు రవీందర్, కాంగ్రెస్ నాయకులు గార్లపాటి చంద్రశేఖర్, ఆవుల యాదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాపురం ఊషయ్య, యాకారి లింగస్వామి నివాళులర్పించారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం పరిధిలో గల ఇందుర్తి గ్రామంలో ఆదివారం బొడ్రాయి(నాభి శిల) ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి, పిడమర్తి రవి, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి, ఎంపీటీసీ ఊరిపక్క సరితనగేష్, అయిలి నర్సింహగౌడ్, లపంగి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన



ధాన్యం రాశులను పరిశీలిస్తున్న నాయకులు

నకిరేకల్ : అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి కోరారు. నకిరేకల్ మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఏఐకేఎంఎస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంగరాల నర్సింహ, మామిడోజు వెంకటేశ్వర్లు, పిట్టల అనిల్, శ్రీనివాస్‌రెడ్డి రాములు, సైదులు ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను చేరువ చేస్తాం



కళాశాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత చేరువ చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నార్కట్‌పల్లి మండలానికి నూతనంగా మంజూరైన జూనియర్ కళాశాల భవనం ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే పరిశీలించారు. మండల కేంద్రంలోని ఏఎంఆర్ కళాశాల భవనంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల ఏర్పాటుతో నియోజకవర్గ పరిధిలోని చిట్యాల, కట్టంగూరు, నార్కట్‌పల్లి మండలాల విద్యార్థుల ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ కోర్సులతోపాటు రెండు ఒకేషనల్ కోర్సులతో మొదటి సంవత్సరం విద్యా బోధన జరుగుతుందని పేర్కొన్నారు. ఏడాదిలోపు నూతన భవనాన్ని మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగెట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావనిశ్రీధర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి పనుల పరిశీలన

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో రూ.32 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల వైద్యశాల భవనం పనులను ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

వర్షానికి కూలిన ఇల్లు, విద్యుత్ స్తంభాలు



శాలిగౌరారం : వర్షానికి కూలిన ఇల్లు



మర్రిగూడ : ట్రాన్స్‌ఫార్మర్ వద్ద కూలిన స్తంభాలు

శాలిగౌరారం : అకాల వర్షాలధాటికి రేకుల ఇల్లు కూలిన సంఘటన శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని పావురాలగూడెంలో ఆదివారం జరిగింది. సంఘటనకు సంబంధించిన వివరాలు.. పావురాలగూడెం గ్రామంలో బొల్లికొండ శ్రీరాములుకు చెందిన రేకుల ఇల్లు శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ప్రమాద సమయంలో ఇంట్లో బాధిత కుటింబీకులు పక్కన ఉన్న మరో గదిలో నిద్రిస్తుండడంతో ప్రాణాపాయం తప్పింది. సుమారు రూ. 1.50 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధిత కుటుంబీకులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని కోరారు.

మర్రిగూడ : మండలవ్యాప్తంగా శనివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి రాంరెడ్డిపల్లి గ్రామంలో లపంగి అనంతంకు చెందిన పశువుల పాక రేకుల షెడ్డు ఎగిరిపోయింది. సమీపంలో ఉన్న ఐదు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దాదాపు రూ.20వేలకు పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. కూలిన స్తంభాలను తిరిగి ఏర్పాటు చేస్తామని విద్యుత్ ఏఈ రాజేష్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ



పూజలో పాల్గొన్న వినీలారెడ్డి-విజయ్ మోహన్

కనగల్ : దోరెపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మద్ది విద్యాసాగర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కూతురు,అల్లుడు మద్ది వినీలారెడ్డి-విజయ్ మోహన్ అదే గ్రామంలో నిర్మించనున్న సీతారామచంద్ర స్వామి ఆలయానికి ఆదివారం నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్, సాగర్ ఎమ్మెల్యే భగత్‌లు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ కరీంపాష, స్థానిక సర్పంచ్ అయితగోని యాదయ్యగౌడ్, ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాదగోని సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పురోహితుడు రాంప్రసాద్ మృతి

కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామానికి చెందిన పురోహితుడు సముద్రాల రాంప్రసాద్‌శాస్త్రి (40) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆయన గతంలో యాదరిగి గుట్ట ఆలయంలో పురోహితుడిగా పనిచేశారు. రాంప్రసాద్‌కు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. రాంప్రసాద్ మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్, యాదగిరిగుట్ట ప్రధాన ఆలయ అర్చకులు వెంకటాచార్యులు, శ్రీనివాసాచార్యులు, స్థానిక పురోహితులు అరవిందశాస్త్రి, సీతారాయశాస్త్రి, ఫరీద్, భార్గవ్, సతీష్, కరీం తదితరులు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

పార్కు ఏర్పాటుకు భూమి పూజ

చిట్యాల : మండలంలోని వెంబావి గ్రామంలో పార్కు నిర్మాణానికి ఆ గ్రామ ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత నిధులతో తన తండ్రి వడ్డెపల్లి వెంకటేశం స్మారకార్థం ప్రజల సౌకర్యార్థం గ్రామంలో పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ మండల కోఆర్డినేటర్ అద్దెల లింగారెడ్డి, తాళ్ళవెల్లంల సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, ఉప సర్పంచ్ బచ్చుపల్లి భాస్కర్‌రావు, నక్క శ్రీశైలం, పాండురావు, వెంకటేశం, పాపయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ : ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 14న జరిగే ఆమ్ ఆద్మీ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ అన్సారి కోరారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమ్మేళనానికి తెలంగాణ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే సోమనాథ్ భారతి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, శోభన్ బాబు పార్లమెంట్ కన్వీనర్ మహమ్మద్ అఫ్జల్, నరేష్ కుతుబుద్దీన్ మహేందర్ పాల్గొన్నారు.

గ్రామశాఖ అధ్యక్షుల నియామకం

శాలిగౌరారం : మండలంలోని వల్లాల, ఇటుకులపహాడ్ గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులను నియమించినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న ఆదివారం విలేకరులకు తెలిపారు. వల్లాల గ్రామశాఖ అధ్యక్షుడిగా భూపతి సత్యనారాయణ, ఇటుకులపహాడ్ గ్రామశాఖ అధ్యక్షుడిగా అల్లి రామ్మోహన్‌రాజును నియమించినట్లు పేర్కొన్నారు.

అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తా

నల్లగొండ టూ టౌన్ : పట్టణంలో అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తానని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 48వ వార్డులో రూ.70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రెయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి దత్తత నియోజకవర్గమైన నల్లగొండలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్, సింగల్ విండో చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నరాజు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

మునుగోడు : మండల పరిధిలోని పలివెల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆనాడు వారికి చదువు చెప్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, పాండురంగయ్య, సత్తయ్య, కుమారస్వామి, నజీర్, తబిత, పూర్వ విద్యార్థులు గుర్రం వెంకటేశ్వర్లు, బండ రాంరెడ్డి, స్రవంతి, శ్రీనివాసులు, వేణు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

బెంబేలెత్తిస్తున్న వానరాలు, శునకాలు

- ఇళ్లపై పెంకులు తొలగిస్తున్న వానరాలు
- వీధుల్లో కుక్కల స్వైర విహారం
- భయబ్రాంతులకు గురవుతున్న నకిరేకల్ ప్రజలు



రోడ్డుపై విచ్చలవిడిగా సంచరిస్తున్న వానరాలు



నకిరేకల్‌లోని ఓ వీధిలో కుక్కల స్వైరవిహారం

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపాలిటీలో కోతులు, కుక్కలు, పందుల బెడద తీవ్రంగా ఉంది. ఇళ్ల మధ్య పందుల స్వైరవిహారంతో అపరిశుభ్రత నెలకొంటోంది. ఇటీవల పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన నకిరేకల్‌లో జనాభా 40 వేల పైచిలుకు ఉంది. రోజురోజుకు విస్తరిస్తున్న నకిరేకల్ పట్టణంలో ఒక వైపు కోతులు, మరోవైపు కుక్కలు, ఇంకోవైపు పందుల బెడద ప్రజలకు దడ పుట్టిస్తోంది. కోతులు ఇళ్ల పై ఎగురుతూ పెంకులను పగులగొడుతున్నాయి. కోతులు ఇళ్లలోకి ప్రవేశించి పిల్లల్ని భయబ్రాంతులకు గురిచేస్తున్నాయి. వంట పాత్రలు, తినే పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. పిల్లల్ని, మహిళలను గాయపరుస్తున్నాయి. కోతులకు భయపడి ఇళ్ల వద్ద గృహిణులు ఒంటరిగా ఉండాలంటే భయపడుతున్నారు. ఇంటి తలుపులు తీసి ఉంచితే ఇక అంతే సంగతలు.. ఇంట్లో ఉన్న సరుకులు మాయం కాక తప్పడం లేదు. ఆర్థిక స్థోమత కల వారు పెంకులు తీసి రేకుల కప్పు వేసుకుంటున్నారు. నిత్యం జనావాసాల్లో వానర సైన్యం ,శునకాలు స్వైర విహారం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

చిరు వ్యాపారుల పరిస్థితి దారుణం..

ఇటీవలకాలంలో పట్టణంలోని పలు కాలనీల్లో కోతుల బెడద తీవ్రమైంది. ఇంట్లో, పెరట్లో పెంచుకునే పండ్ల, పూల మొక్కలను నాశనం చేస్తున్నాయి. ఇంటిపై ఉన్న కేబుల్ వైర్లను కూడా తెంపేస్తున్నాయి. తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారుల పరిస్థితి దారుణంగా ఉంది. కోతుల నివారణ కోసం మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఇళ్ల మధ్య ఖాళీ ప్లాట్‌లలో పందులు ఆవాసాలు ఏర్పాటు చేసుకుని అపరిశుభ్రం చేస్తున్నాయి. మరోవైపు వీధుల్లో వెళ్లేవారిని కుక్కలు గాయపరుస్తున్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంటపడి కింద పడేసి గాయపరుస్తున్నాయి. అధికారులు స్పందించి గ్రామంలో కోతులు, కుక్కలు, పందుల బెడద నివారించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నివారణ చర్యలు చేపడతాం



నకిరేకల్ మున్సిపాలిటీలో కుక్కలు, కోతులు, పందులు బెడద అధికంగా ఉన్న విషయం వాస్తవం. కోతుల నివారణకు తగు చర్యలు చేపడతాం. పందులు సాకుతున్నావారికి నోటీసులు అందించాం. కుక్కలను చంపడానికి మాకు అధికారం లేదు.

-బాలాజీ, మున్సిపాలిటీ కమిషనర్, నకిరేకల్

కోతుల బెడద నివారించాలి



పట్టణంలో కోతులు, పందులు, కుక్కల నివారణకు శాశ్వత పరిష్కారం కనుక్కోవాలి. మా కాలనీలో కోతులు గుంపులుగా ఇళ్లలోకి వస్తున్నాయి. ఇంటి తలుపులు తెరిస్తే ఇంట్లోకి ప్రవేశించి కూరగాయలు, పండ్లు ఇతర వస్తువులు తీసుకెళుతున్నాయి.

-భూపతి యశోద, సుందరయ్యనగర్, నకిరేకల్ మున్సిపాలిటీ